TIMES OF VARTHA (15-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/15/2025 6:44 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ శనివారం, 15 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 193 పేజీలు 08 వెల : 6/-

# నేనే ఆఖరి రెడ్డి
# సీఎం అయినా ఫర్వాలేదు

### పేదల కోసం పని చేస్తేనే పదవులు.. ఢిల్లీ పైరవీలతో రావు : సీఎం రేవంత్‌రెడ్డి

- ఈ లెక్కల్ని తప్పుపడితే నష్టపోయేది బీసీలే
- ప్రధాని నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ..
- ఓసీగా పుట్టి కులాన్ని బీసీల్లో చేర్చుకున్నాడు
- వర్గీకరణ అమలుకు చట్టం: సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రేవంత్‌రెడ్డే ఆఖరి రెడ్డి సీఎం అంటూ ఒకాయన మాట్లాడారు. నేను ఆఖరి రెడ్డి సీఎం అయినా ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా, సీఎంగా కులగణన సర్వే బాధ్యత తీసుకున్న. త్యాగానికి సిద్ధమయ్యే ఈ లెక్కలను పక్కాగా చేయించిన. ఈ లెక్కల్లో తప్పే చేయాలనుకుంటే మా రెడ్డీలను 5 శాతం లోపు.. బీసీలను 50 శాతం పైన ఎందుకు చూపుతా?" అని రేవంత్ ప్రశ్నించారు. నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టడమే ధర్మం అనుకుని ప్రతి మనిషి సమాచారం పక్కాగా సేకరించామ న్నారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకుని ఆదేశాలు పాటించాము కాబట్టే ఈ రోజున ఇక్కడికి రాగలిగానని చెప్పారు. దేశంలో ఏ నాయకుడైనా చేశాడా? అన్నది ఆలోచన చేయాలన్నారు. ప్రభుత్వం ఈ నెల 16 నుంచి చేపట్టనున్న కులగణన సర్వేలో వివరాలు నమోదు చేయించుకోకుంటే కేసీఆర్ కుటుంబానికి సామాజిక బహిష్కరణే శిక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాలంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇళ్ల ముందు మేల్కొలుపు డప్పు కొట్టాలంటూ బీసీలకు పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేతలకు కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణలపైన అవగాహనా కార్యక్రమం జరిగింది. కులగణన సర్వేపైన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఎస్సీ వర్గీక రణపైన మంత్రి దామోదర్ రాజనర్సింహలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంత చెప్పినా కులగణన సర్వేలో వివరాలు నమోదు చేయకుంటే కేసీఆర్, కేటీఆర్, హరీషరావులను సామాజిక బహిష్కరణ చేయాలంటూ పిలుపునిచ్చారు. అత్యంత కీలకమైన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణలపైన కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత మైన నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. ప్రత్యర్థి పార్టీ నాయకులు.. ప్రభుత్వం తీసుకున్న కులగణన ప్రక్రియ పైన అపోహలు సృష్టించి తప్పుల తడకన్న అభిప్రా యాన్ని కలిగించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన చేసి, బలహీన వర్గాల వారి జనాభాను లెక్క కట్టి, వారి కోటా వారికి ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందంటూ రాహుల్ గాంధీ మాట ఇచ్చారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ మాటను నిలబెట్టే బాధ్యతను తీసుకున్న తాము.. నిర్దిష్టమైన ప్రణాళికతో కులగణన ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ప్రతి 150 ఇండ్లను ఒక యూనిట్ గా తీసుకొని, ఎన్యూమరేటర్లను నియమించి సంపూర్ణ సమాచారాన్ని సేకరించామని చెప్పారు. సర్వే మనమే రాసుకున్నమంటూ కేసీఆర్ లాంటి వారు మాట్లాడతారని ముందే ఊహించి, మాన్యువల్ డాక్యుమెంట్లలో ఇంటి యజమాని, ఎన్‌రోలర్, సూపర్ వైజర్లతో సంతకాలూ పెట్టించామన్నారు. బలహీన వర్గాలను ఏబీసీడీఈ కేటగిరీలుగా చేసి.. విడివిడిగా ఎంత మంది ఉన్నారని లెక్క తేలిస్తే.. 56.33 శాతం మంది ఉన్నారని లెక్క తేలిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. "మైనార్టీల లెక్క ఎట్ల తీస్తరని కొందరు అంటున్నారు. బీసీ ఈ కోటా కింద 4 శాతం రిజర్వేషన్లు పొందుతున్న మైనార్టీల లెక్క తీయక తప్పదు" అని సీఎం చెప్పారు. చెట్ల మీద విస్తర్లు కుట్టినట్లుగా 12 గంటల్లో సమగ్ర కుటుంబ సర్వే చేసిన కేసీఆర్ కాకిలెక్కలు అందించారన్నారు. ఎస్సీ ఉప కులాలు ఉన్నదే 59 అయితే సమగ్ర కుటుంబ సర్వేలో 82 ఉపకులాలు ఉన్నట్లుగా తేల్చారని రేవంత్ ప్రస్తావించారు. కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీషరావులు పాల్గొని వివరాలు ఇచ్చిన తర్వాత లెక్కల గురించి మాట్లాడాలని స్పష్టం చేశారు. సర్వేలోపాల్గొనని కేసీఆర్‌కు తెలంగాణ సమాజంలో జీవించే హక్కే లేదన్నారు. వివరాలు ఇవ్వకుండా జన జీవన స్రవంతిలో లేని 16 లక్షల పైచిలుకు జనాభాలో కేసీఆర్, కేటీఆర్, హరీషరావు, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి వంటి గ్యాంబ్లర్స్

మిగతా 7లో..



## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల
# ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్

### దీపా దాస్‌మున్షీ స్థానంలో నియామకం

**న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. దాదాపు ఏడాదిపాటు ఇన్‌చార్జిగా వ్యవహరించిన దీపా దాస్‌మున్షీ స్థానంలో మీనాక్షి బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే, కాంగ్రెస్ భాగస్వామ్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్న జార్ండ్‌కు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొప్పుల రాజుకు అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది. వీరితోపాటు దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇన్‌చార్జులను నియమించింది. ఇందులో త్వరలో ఎన్నికలు జరగనున్న బిహార్ సైతం ఉంది. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం రాత్రి నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. బిహార్ ఇన్‌చార్జిగా పార్టీ సీనియర్ నేత కృష్ణ అల్లవారు, హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్ ఇన్‌చార్జిగా రజనీ పాటిల్, హరియాణాకు బీకే హరిప్రసాద్, మధ్యప్రదేశ్‌కు హరీశ్ చౌదరి, తమిళనాడు, పుదుచ్చేరికి గిరీశ్ చౌడాంకర్, ఒడిసాకు అజయ్‌కుమార్ లల్లూ, మణిపూర్, త్రిపుర, సిక్కిం, నాగాలాండ్‌కు సప్తగిరి శంకర్ ఉల్కాను నియమించారు. కాగా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసకు కొత్త ఇన్‌చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్.. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. మధ్యప్రదేశకు చెందిన ఆమె కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎసయూఐ నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1999 నుంచి 2022 వరకు ఎన్ఎస యూఐ జాతీయ అధ్యక్షురాలిగా పని చేశారు. ప్రస్తుతం రాజీవ్‌గాంధీ పంచాయతీ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలిగా ఉన్నారు. 2009 నుంచి 2014 వరకు మంద్‌సౌర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా పనిచేసిన మీనాక్షి నటరాజన్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ టీమ్‌లో కీలక సభ్యురాలనే పేరుంది. మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

మిగతా 7లో..

# త్వరలోనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం

- వాణిజ్య లోటును పూడ్చుకుంటాం
- భారత్‌కు యుద్ధ విమానాలు, చమురు విక్రయం
- త్వరలోనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం
- మోడీతో చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన
- చైనా సరిహద్దులో ఘర్షణలు నిలిచిపోవాలన్న ప్రధాని




**వాషింగ్టన్:** చమురు, గ్యాస్ అమ్మకాలతో వాణిజ్య లోటును సులభంగా పూడ్చుకోగలమని ట్రంప్ అన్నారు. దీనిపై తాను, మోడీ ఓ ముఖ్యమైన ఒప్పందం కుదుర్చుకున్నామని ఆయన చెప్పారు. భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా చేసే ప్రపంచ దేశాల జాబితాలో అమెరికాది ప్రథమ స్థానం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 'భారత్‌తో అమెరికా వాణిజ్య లోటు సుమారు 100 బిలియన్ డాలర్లకు చేరింది. గత నాలుగు సంవత్సరాల కాలంలో చోటుచేసుకున్న అసమానతలపై చర్చించి పరిష్కారాన్ని సాధించాలని నేను, మోడీ అంగీకారానికి వచ్చాం. వీటిపై ఇప్పటికే చర్చించి ఉండాల్సింది. కానీ అలా జరగలేదు' అని ట్రంప్ వివరించారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు అంటే 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించు కున్నామని మోడీ వివరించారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల బృందాలు త్వరలోనే అంగీకారానికి వస్తాయని చెప్పారు. ఇంధన భద్రత కోసం చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి సారిస్తామని, ఇంధన మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు అణు ఇంధనాన్ని కూడా పెంచుతామన్నారు. చిన్న మాడ్యులర్ రియాక్టర్లపై సహకారాన్ని పెంచుకునే విషయంపై కూడా ట్రంప్‌తో చర్చించానని తెలిపారు. కాగా అణు సహకారంపై ట్రంప్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీనివల్ల లక్షలాది మంది భారతీయులకు సురక్షితమైన, స్వచ్ఛమైన విద్యుత్ అందుబాటు ధరలో లభిస్తుం దని చెప్పారు. భారత్‌పైనా బరాబర్ సుంకాలేస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా పన్నుల విషయంలో తగ్గబోమని మోడీ ముందే తేల్చి చెప్పారు. వైట్‌హౌస్‌లో భేటీ అనంతరం నేతలిరువురూ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను ట్రంప్ సమర్థించుకున్నారు. భారత్ తమపై ఎంత శాతం పన్ను విధిస్తే.. తాము అంతే వసూలు చేస్తామన్నారు. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. యూరప్ దేశాలు తమ ఉత్పత్తులపై

మిగతా 7లో..

# మోటార్లకు మీటర్లు పెట్టం

- పెరిగే డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం : విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులకు తలొగ్గి వ్యవసాయ మోటార్ల దగ్గర మీటర్లు పెట్టబోమని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) సీఎమ్‌డీలు వరుణ్‌రెడ్డి, ముషారఫ్ ఫారూఖీ, టీజీట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు తదితరులతో కలిసి ప్రజాభవన్‌లో రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, డిమాండ్, పంపిణీపై ప్రజాభవన్‌లో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. తమ ప్రభుత్వ ఏడాది పాలనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేశామనీ, వచ్చే వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా పెరుగుతుందని అంచనా వేశామన్నారు. తాజాగా ఈనెల 10వ తేదీ రాష్ట్రంలో 15998 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైనా, ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేశామని చెప్పారు. రాష్ట్రంలో 21,339 మెగావాట్ల పవర్ అందుబాటులో ఉన్నదనీ, 2030 సంవత్సరానికి 24,215 మెగావాట్లు, 2035 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ పెరుగుతుందని అంచనా వేశామన్నారు. ఏటా 8 శాతం విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని వివరించారు. విద్యుత్ పాలసీ తెచ్చామనీ, క్లీన్ అండ్ గ్రీన్ పవర్‌కు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సింగరేణి నుంచి థర్మల్ పవర్ పెంచుకుంటామనీ, నైనీ కోల్ బ్లాక్ దగ్గరే పిట్ హెడ్ థర్మల్ ప్లాంట్ పెట్టాలని ప్రయత్నిస్తున్నామన్నారు. హిమాచల్ పదేశ్‌లో హైడల్ ప్రాజెక్ట్ ఏర్పాటు పరిశీలనలో ఉందనీ, దీనికోసం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి చర్చలు జరిపామన్నారు. 2015లో యాదాద్రి పవర్ ప్లాంట్‌కు అప్పటి ప్రభుత్వం శంకుస్థాపన చేసిందనీ, 2022 నుంచి అక్కడి పనులు నిలిచిపోయాయనీ, తాము అధికారంలోకి వచ్చాకే అక్కడికి రైల్వే లైన్ వేయించి బొగ్గు సరఫరాకు పనులు చేపట్టామని వివరించారు.

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-02-2025


## నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యం

### నిజామాబాద్ జిల్లా ఎస్ ఈ రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



వినియోగదారులకు నిరంతరం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని నిజామాబాద్ ఎస్ ఈ రవీందర్ అన్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేకంగా చర్యలు చేపట్టిందనీ, ఇందులో భాగంగా 33 కెవి సంగం సబ్ స్టేషన్ కు ప్రస్తుతము 33 కెవి చిన్నపెంట ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా అందజేయడం జరుగుతుందనీ,33 కెవి రుద్రూర్ ఫీడర్ నుంచి సంఘం సబ్టేషన్ వరకు 3.5 కిలోమీటర్ల లైన్తో ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా చేయడానికి జిల్లా ఎస్ ఈ రాపల్లి రవీందర్ చేతులమీదుగా అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ ఈ రవీందర్ మాట్లాడుతూ 33 కేవి రుద్రూర్ ఫీడర్ 30 లక్షల వ్యయంతో నిర్మాణం చేశామన్నారు. రుద్రూరు ఫీడర్ ఏర్పాటు చేయడంతో రెండు 132 కె వి సబ్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు 132 కెవి జాకోర, కోటగిరి సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ టెక్నికల్ ఏ. రమేష్, డిఈ ఆపరేషన్ బోధన్ ఎండి ముక్తార్, డి ఈ కన్స్ట్రక్షన్ డి వెంకటరమణ, ఎడి ఈ ఆపరేషన్ కే.నగేష్ కుమార్,ఎడి ఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్, ఏ ఈ రూరల్ బోధన్ మారుతి, జెఏఈ కన్స్ట్రక్షన్ ఆర్.సుమిత,ఎస్ఎల్ఐడిసి రాజు,ఎల్ఐ శివప్రసాద్,స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# రెంజల్ లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

### బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ....

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్





నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరిం చుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపా యాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గ దర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా,లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీఎంకు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు,దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక అధికారులు ,తదితరులు ఉన్నారు.

# మాధవన్న పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ఈ నెల 16న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే మాధవన్న పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రమేష్ పిలుపునిచ్చారు. గొర్రెపాటి మాధవరావు తన జీవితాంతం మానవ హక్కుల కోసం, బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడారని, బాధితులకు కోర్టుల్లో కేసులు వేసి మాధవరావు నష్టపరిహారం ఇప్పించారని ఆయన అన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16న మధ్యాహ్నం 2 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జరిగే గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ వాల్ పోస్టర్లను స్థానిక ఎల్లమ్మ గుట్ట కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గొర్రెపాటి మాధవరావు తన జీవితాంతం పీడిత ప్రజల కోసం, నిర్వాసితుల కోసం, ఆదివాసీల కోసం పోరాడారని చెప్పారు. ఎక్కడ హక్కుల హననం జరిగితే అక్కడ మాధవరావు ఉండేవారని, హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసే వారని తెలియజేశారు. మానవ హక్కుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ అనేక అంశాల మీద పుస్తకాలు వ్రాసి, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన మూడు బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు నమోదు చేసి బాధితులకి నష్టపరిహారం కోసం పోరాడి విజయం సాధించారని, ఈ కేసులు రాష్ట్ర చరిత్రలో సంచలనంగా మారాయని అన్నారు. నిజామాబాద్ నగరంలోని ద్వారక నగర్, కోటగల్లి, శ్రామిక నగర్, గూడెం తదితర చోట్ల పేద ప్రజలకు ఇండ్ల పట్టాల కోసం, న్యాయ స్థానాల్లో పోరాడి విజయం సాధించారని చెప్పారు. ఈనెల 16న జరిగే రాష్ట్రస్థాయి సంస్మరణ సభలో ప్రజా హక్కుల న్యాయవాది గొర్రెపాటి మాధవరావు అనే పుస్తకాన్ని రిటైర్డ్ జడ్జి సుదర్శన్, సీనియర్ హైకోర్టు న్యాయవాది నందిగం కృష్ణారావు ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం జరిగే సభలో మానవ హక్కుల వేదిక జాతీయ నాయకులు చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షుడు భుజంగ రావు, న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, ఆకుల పాపయ్య, సామాజిక కార్యకర్త కన్నెగంటి రవి తదితరులు ప్రసంగిస్తారన్నారు. కావున మాధవరావు సంస్మరణ సభను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు, రిటైర్డ్ జడ్జి వై. కృష్ణ గోపాలరావు, కోశాధికారి ఆకుల సత్యనారాయణ, న్యాయవాదులు గగన్, అన్వేష్, బస పవన్, ప్రసాద్, మాధవన్న కూతురు మధుమిత పాల్గొన్నారు.

## తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక జిల్లా కేంద్రంలోని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ కార్యాలయంలోతెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి రాయల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికైనా ఎల్ఆర్ఎస్ ఉచితంగా చెయ్యాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో ఉన్న సంఘ సభ్యులందరికీ ఐడెంటి కార్డ్స్ ఇస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశ గాని కృష్ణ గౌడ్,పట్టణ అధ్యక్షులు తీగల దుర్గేష్,జిల్లా ఉపాధ్యక్షులు గంటి శ్రీనివాస్,పట్టణ కోశాధికారి దాచేపల్లి సుధాకర్,ఎండి నాజర్ మహిళా ప్రతినిధి ఉమాదేవి,కాలేరు మురళి ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో చనిపోయిన జవాన్లకు ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త – మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం పుల్వామాల్లో చనిపోయిన జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ సెంటర్ అధ్యక్షులు దార కుమార స్వామి మాట్లాడుతూ, అమర జవాన్ల కారణంగానే నేడు దేశంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉంటున్నారని తెలిపారు. కానీ నేటి యువత పక్కదారి పడుతున్నారని, యువతరం మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ,బానిసలుగా మారి చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నేటితరం యువత ఆర్మీలో కానీ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, దేశానికి ఏదో ఒక విధమైన సేవ చేసినప్పుడే ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ సెంటర్ సభ్యులు తులా ఆంజనేయులు, చంద్రకాంత్, లక్ష్మణ్ శ్రీనాథ్,తోట వెంకటేష్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సురేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని ప్రమాణస్వీకారానికి తరలిన నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో శుక్రవారం నిర్వహించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి పట్టణానికి, నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శివ చరణ్ ప్రమాణ స్వీకారం అనంతరం ఆయనను పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, త్వరలోనే యువజన కాంగ్రెస్ ఎన్నికలో ఎన్నికైన సభ్యులు వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్, చెన్నూరు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జలంపల్లి సృజన్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బియ్యపు రవికిరణ్, యువజన నాయకులు ఎండి తౌసిఫ్, ఒజ్జ గణేష్, రాజేష్, సూరజ్, శశి, మహేష్, సురేందర్, అజయ్ లు పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి


### కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కులాంతర వివాహితుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని చార్వక ట్రస్ట్ హాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులంతార వివాహాల జంటలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి, వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దూర్కే మోహన్ మాట్లాడుతూ, ఇటీవల రాజస్థాన్ ప్రభుత్వం అక్కడి అసెంబ్లీలో ప్రత్యేక రక్షణ చట్టం కోసం తీర్మానం చేసిందని గుర్తు చేశారు. రాజ్యాంగమే కుల నిర్మూలనే తన లక్ష్యంగా ప్రకటించుకుంటే, దానిని అమలు జరిపే పాలకులు మాత్రం వాటి ప్రోత్సాహం పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తుందని ఆరోపించారు. కులంతార వివాహాల ప్రోత్సాహం కేవలం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మాత్రమే జిఓ నెంబర్ 12 ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇస్తుందని బిసి, మైనార్టీ, ట్రైబుల్ శాఖలు ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఒక శాతం ప్రాధాన్యత నివ్వాలని, ఇంటి స్థలం ఇచ్చి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కులంతర వివాహాల్లో తారతమ్యాలు లేకుండా తాను పుట్టిన కులం కాకుండా వేరే ఏ కులంలో వివాహం చేసుకున్న జంటలకు అందరికీ 10 లక్షల రూపాయలు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయని, సగటున ప్రతిరోజు ఐదు దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో రాష్ట్రం దళితులపై దాడుల్లో ఆరవ స్థానంలో ఉందని, అట్రాసిటీ చట్టం చిత్తశుద్ధితో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాజేశం, సంకె రవి, బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాందాస్, సామాజిక ఉద్యమకారులు కలవల శంకర్, సమ్మన్న, కైలాసం సిఐటియు జిల్లా నాయకులు రంజిత్, ప్రకాష్, బోడింకి చందు,అనిల్ కులాంతర వివాహం చేసుకున్న జంటలు కామెర మధుకర్ సరిత, తిలక్ భవాని, ప్రశాంత్ శ్రావణి, సుజాత లు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఉత్తర్వులను సవరించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తలసేమియా, సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ఉత్తర్వులను సవరించాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు, అదేవిధంగా సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు వినతిపత్రాన్ని ఈమెయిల్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గత కేసిఆర్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకానికి 5 లక్షల రూపాయలు కేటాయించగా, రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకానికి 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల ప్యాకేజీకి పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని తలసేమియా, సికిల్ సెల్ ఆరోగ్య శ్రీ పథకానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెల 15 వేల రూపాయల ప్యాకేజీ అందించగా, ఈ ప్యాకేజ్ లోనే ఐరన్ చిలేషన్ మాత్రలు, రక్తపరీక్షలు మాత్రమే ఉన్నాయన్నారు. కానీ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఐరన్ ఓవర్ లోడ్ ఎక్కువగా ఉన్నప్పుడు ఐరన్ చలేషన్ మాత్రలతో పాటు డేస్వరాల్ ఇంజెక్షన్లు ఇన్ఫ్యూజ్ పంపుతో వాడాలని, అదేవిధంగా రక్త ఎక్కించడానికి లూకోసైట్ ఫిల్టర్లతో రియాక్షన్లు కాకుండా రక్తమెక్కించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల పెంచినప్పుడు డేస్వరాల్ ఇంజక్షన్లు, ఇన్ఫ్యూజ్ పంపులు, లూకోసైట్ ఫిల్టర్లు, అర్హులైన వ్యాధిగ్రస్తులకు బోనో మార్పిడి ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ వ్యాధిగ్రస్తులకు ఏది అవసరం ఉన్నదో దానిని ఆరోగ్య శ్రీ పథకంలో చేర్చకుండా, కేవలం నెలకు 15వేల రూపాయల పాత ప్యాకేజీనే కొనసాగించడం సరైనది కాదని, దీంతో వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం ప్యాకేజీని 15 వేల రూపాయల నుండి 30 వేల రూపాయలకు పెంచి, ఆరోగ్యశ్రీ పథకంలో డేస్వరాల్ ఇంజక్షన్లు, ఇన్ఫ్యూజ్ పంపులు, లూకోసైట్ ఫిల్టర్లు, అర్హులైన వ్యాధిగ్రస్తులకు బోనో మార్పిడిని ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని కోరారు.

## పందిళ్ళపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని పందిళ్ళపల్లి మున్నేరు పరివాహ ప్రాంతం శ్రీ గంగా గౌరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. మున్నేరు పరివాహ ప్రాంతం గంగమ్మ తల్లి నామస్మరణతో మార్మోగింది. వేద పండితులు బోర్ర వాసుదేవా చార్యులు సమక్షంలో ముందుగా యాగ కార్యక్రమం భక్తుల సమక్షంలో వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజాక్రతులను చింతకాయల నరేష్- శైలజ దంపతులు కొనసాగించారు. అనంతరం విగ్రహ దాత చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు -స్వాతి దంపతులను వేద పండితులు ఆశీర్వదించారు. భక్తుల కోలాహం నడుమ విగ్రహ ప్రతిష్ట జై గంగమ్మ తల్లి నామస్మరణలతో వైభవంగా జరిగింది. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వత్సవాయి మంగారావు, గ్రామ పెద్దలు వత్సవాయి జానకి రాములు మంగు ప్రకాష్ లింగం కోటేశ్వరరావు, నంబూరి నాగేశ్వరరావు, బండ్ల రామయ్య కొల్లి నారాయణ ,గుండా సత్యనారాయణ లింగం ప్రభాకర్, మేకల ప్రసాదరావు లింగం వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-02-2025
3

# ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగలిలో గల ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఇన్నర్ వీల్ క్లబ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సేవలు అందజేశారు. ఇందులో భాగంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలు వైష్ణవి రాచకొండ,కార్యదర్శి డాక్టర్ తేజస్వికల ఆధ్వర్యంలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న ఈ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యను పటిష్టం చేసేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ ఈ సంవత్సరం తమ పాఠశాలను ఎంచుకుందని,మౌలిక వసతులను కల్పించడంతోపాటు వారికి అవసరమైన ఇతర సామాగ్రిని సైతం అందజేసేందుకు ఏడాది పొడుగునా అంకిత భావంతో పని చేశామన్నారు. సమాజసేవ కార్యక్రమాలలో భాగంగా పేద విద్యార్థులకు చేయూతను అందించేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని వారు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం ఒక పాఠశాలను ఎంచుకొని ఏడాది పాటు సహా సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలత చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు స్వప్న హాట్రెజ, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు : వైరా ఏసీపీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

బూదాల మనోజ్‌పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తునట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. నాగులవంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పెర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు. ఈవిషయమై ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

# కాసీపేట ను వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సమాజంలో చదువు రాని వారి కోసం చదువుకున్న వారు బాధ్యత వహించి, చదువు చెప్పాలని, కాసీపేట ను వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లకు చదువు నేర్పించడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎస్సి కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ మాట్లాడుతూ, జిల్లాలోని వయోజన విద్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, మైనార్టీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, విద్యాశాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బంది సమన్వయంతో కాసీపేట మండలంలో 100 రోజుల్లో వంద శాతం అక్షరాస్యత సాధించాలని, ఇందుకొరకు అన్ని శాఖలు సహాయ సహకరాలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కాసీపేట మండలంలోని 2500 మంది మహిళలు, 1447 మంది పురుష నిరక్షరాస్యులకు చదువు నేర్పించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అధికారులు, సిబ్బంది, అక్షర వాలంటీర్లు, చదువుకున్న వారు తమ వంతు బాధ్యత వహించి, మండలంలోని నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కే చౌదరి, క్వాలిటీ ఎడ్యుకేషన్ సమన్వయకర్త సత్యనారాయణ మూర్తి, సమన్వయకర్తలు, రీసోర్స్ పర్సన్లు, అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

34 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీలకు కామారెడ్డి జిల్లా బాల బాలికల జట్టును శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారిలో ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగా వేంకటేశ్వర గౌడ్ తెలిపారు. బాల బాలికలకు అండర్ 16 విభాగంలో జిల్లా నలుమూలల నుండి బాలురు 65బాలికలు 50 పాల్గొన్న క్రీడాకారుల్లో ఉత్తమ క్రీడా ప్రదర్శన చేసిన 12 మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 20నుండి వికారాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికన అయిన జట్టు కామారెడ్డి కి ప్రాతినిద్యం వహిస్తుందని ఆయన తెలిపారు ఎంపిక కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల బాణాల భాస్కర్ రెడ్డి, లక్ష్మన్ రాథోడ్,రాజు,సంజీవ్, బాలకృష్ణ, అశ్విన్, నిరంజన్ పాల్గొన్నారు.

# టోర్న మెంట్ లో ఆడనున్న 17 మండలాల గ్రామీణ సీనియర్ క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఈ నెల 16- వ తేది నుండి రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 17 మండల స్థాయి ఉమ్మడి ఖమ్మ జిల్లా గ్రామీణ సీనియర్ క్రికెట్ క్రీడాకారులతో ఖమ్మం లోని స్థానిక సర్ధార్ పటేల్ స్టేడియలో నిర్వహించడం జరుగుతుందని తెలగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని ఉభయ జిల్లాల నిర్వహక. కన్వీనర్లు మహమ్మద్ మతీన్, సాయి నిరంజన్ తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మాత్రమే నిర్వహించే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో స్టేడియం వద్దకు హాజరు కావాలని చెప్పారు.. ఆధార్ కార్డు దరఖాస్తు చేసుకునే క్రమంలో ఏ మండలం నుంచి క్రీడాకారులు ఆడ దలుచుకున్నారో ఆమండలానికి చెందినదే ఆధార్ కార్డు వుండాలనే నియమ నిభందనలు వున్నాయని నిర్వాహకులు మతీన్ తెలిపారు.గెలుపొందిన విజేతలకు ఈ రోలింగ్ ట్రోఫీ ను బాబూరావు జ్ఞాపకార్ధముగా ట్రోఫీ ను బహూకరించడం జరుగుతుందని పేర్కొన్నారు..16 మంది క్రీడాకారులు ఫైనల్ వరకు వుంటారని తెలిపారు. ఇదే తేదీన కల్లూరులో కూడా మ్యాచ్ లు జరుగుతాయని, క్రీడాకారుల జట్ల ఎంపిక డ్రా తీసే కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల కెప్టెన్లు ఇన్చార్జిల సమక్షంలో డ్రా తీయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కెప్టెన్లు ఉభయ జిల్లాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరగాళ్ల హింసలు సహించం

### బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ హెచ్చరిక

### న్యాయమూర్తి పై దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేరాలలో నేర నిరూపణ అయిన దోషులు న్యాయమూర్తుల పట్ల హింస ప్రవృత్తితో ప్రవర్తించడాన్ని సహించబోమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాకోర్టులో అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న హరిష పై ఒక కేసులో నేర నిర్ధారణ అయిన దోషి ఒక వస్తువుతో దాడికి పాల్పడడం ఆందోళనకరమని ఆయన అన్నారు. సదరు నేర ఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ లో ఇలాంటి నేరపూరిత ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళ న్యాయమూర్తి పై దాడి న్యాయవ్యవస్థ పై దాడిగా ఆయన అభివర్ణించారు. న్యాయమూర్తులకు అండగా న్యాయవాద సమాజం ఉంటుందని అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ పరిధిలో న్యాయం సమపాళ్ళలో అందే విదంగా శ్రమిస్తారని పేర్కొన్నారు. న్యాయస్థానాలలో నేర న్యాయ విచారణకు హాజరయ్యే నేర చరితగల ముద్దాయిల పట్ల కోర్టు భద్రత సిబ్బంది తగు జాగ్రతలతో వ్యవహరించాలని జగన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నేరమయ ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకుని కోర్టులోకి భద్రత సిబ్బంది అనుమతించాలని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, గంగ ప్రసాద్, ఆశ నారాయణ, మద్దెపల్లి శంకర్ మాట్లాడుతు న్యాయమూర్తులు తమ విధినిర్వహణలో చట్ట ప్రకారమే వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదుల ఏకాభిప్రాయం మేరకు శుక్రవారం కోర్టుల విధులకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు, కార్యదర్శి సురేష్ దొన్పల్, న్యాయవాదులు దీపక్ మానిక్ రాజు, బాగిర్తి సాయిరెడ్డి, సదానంద్ గౌడ్, రత్నాకర్ రెడ్డి, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు. ఇంచార్జీ జిల్లాజడ్జికి వినతిపత్రం జిల్లాకోర్టు ప్రాంగణంలోని రెండవ అంతస్తులోని ఒక కోర్టు గది వద్ద అపరిచిత వ్యక్తుల చర్యలు అపాయకరంగా ఉన్నాయని, న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లే చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఇంచార్జి జిల్లాజడ్జి కనక దుర్గకు వినతి పత్రం అందజేశారు.

# పేద ప్రజల భూముల కోసం నిరంతర పోరాటం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

చద్మల్ పేద ప్రజల భూముల కోసం నిరంతరం పోరాటం చేస్తాం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ చర్మల్ గ్రామ సమావేశం జరిగింది సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడడం జరిగింది.గత 100 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిని అలాగే పోడు భూమిని సాగు చేసుకుంటూ అక్కడ ఉన్న దళిత పేదలు నివసిస్తున్నారు. కానీ గత పదేళ్ల క్రితం మైనింగ్ పేరుతో కొంత భూమి గుంజుకున్నారు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు అలాగే భూమికి బదులు భూమి ఇస్తామని చెప్పి భూమి చూయించలేదు కొంతమంది పోడు భూమిని సాగు చేసుకుంటూ ఉన్నారు వారికి ఎటువంటి హక్కు పత్రాలు ఇవ్వలేదు కాగా ఏటుతోచని పరిస్థితుల్లో అక్కడ దళితులు నివసిస్తున్నారు. కూలి మీద ఆధారపడి బతకడమే తప్ప సెంటు భూమి పట్టలేదు ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందటం లేదు కనీసం అక్కడ నివాసం ఉండడానికి గుడిసెలు నివాసించాల్సి వస్తుంది ప్రభుత్వాలు మారుతున్నాయి లీడర్లు మారుతున్నారు కాని చర్మల్ గ్రామా దళితుల పరిస్థితులు నక్సలైట్ల కాలంలో ఎట్లా ఉన్నాయో అలాగే కనబడుతున్నాయి. అందుకని రైతు సంఘం ముందుండి వారి భూముల యొక్క పట్టా సాధించేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల గంగవ్వ రాజయ్య నాయకులు పాల్గొన్నారు

# లింగంపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండల లింగంపల్లిలో గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అధ్యక్షులుగా శివగౌడ్, ఉపాధ్యక్షులుగా పసుపు రాజు,కార్యదర్శిగా సుంకరి సాయిలు, క్యాషియర్ మున్నూరు గోపి, కమిటీ సభ్యులుగా సిహెచ్ లింగారావు, పిబి హనుమంత్ రావు, టి రాములు, కె. మధుసూదన్, మూర్తి, వడ్ల శీను, చాకలి సాయిలు, భాస్కర్, గంగారం, రాజేందర్ గ్రామాభివృద్ధి కమిటీ మెంబర్లుగా ఎన్నికయ్యారు

# బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ మండల ఇంచార్జ్ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

జుక్కల్ నియోజకవర్గం లో బిసి రాజ్యాధికార సమితి జుక్కల్ మండల ఇంచార్జ్ నియామకం శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార సమితి ఇంచార్జ్ ప్రెసిడెంట్ నియమించారు. బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండల ఇంచార్జ్ తుకారాం ని నియామించిచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇంచార్జ్ తుకారాం మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇంచార్జ్ అధ్యక్షుడు కుమ్మరి యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బంధువులందరికీ అందుబాటులో ఉంటూ పదవికి న్యాయం చేస్తామన్నారుం ఈ యొక్క కార్యక్రమంలో జుక్కల్ ఇంచార్జ్ చిల్వేరి అశోక్ రాజ్ ఇంచార్జ్ మేకల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడిల దత్తు, పడిగల విట్టల్ రావు, కిషన్ రావు, రమేష్, మోహన్ రావు, రాజయ్యలు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# విజ్ఞాన్ హై స్కూల్ కు జిల్లాస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్



జిల్లా స్థాయి కబడ్డీ చాంపియన్షిప్ ట్రోఫీ అందుకున్న విజ్ఞాన్ జట్టు



రన్నర్ అప్ ట్రోఫీని అందుకున్న చందూర్ టీమ్రీస్ బాయ్స్ జట్టు

## రన్నర్ అప్ ట్రోఫీ అందుకున్న చందూర్ బాయ్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ జట్టు జిల్లా స్థాయి అండర్ 16 బాలుర కబడ్డీ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాణిక్ బండార్ జిల్లా పరిషత్ హై స్కూల్లో జిల్లా స్థాయి అండర్ 16 కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా స్థాయిలో బాలుర విభాగంలో మొత్తం 32 జట్లు పాల్గొనగా చందూర్ లోని ప్రభుత్వ టీమ్రీస్ జట్టు, మరోవైపు నుంచి నిజామాబాద్ అర్బన్ లోని విజ్ఞాన్ హై స్కూల్ జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అధ్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. హెూరాహెూరీగా సాగిన ఈ పోరులో 17 - 19 పాయింట్ల తేడాతో విజ్ఞాన్ హై స్కూల్ ఘన విజయం సాధించి అండర్ 16 జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ ట్రోఫిని సొంతం చేసుకుంది. అదేవిధంగా స్వల్ప తేడాతో పోరాడి ఓడిన టీమ్రీస్ చందూర్ జట్టు రన్నర్ అప్ ట్రోఫీని అందుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అట్రోఫీలను, వ్యక్తిగత మెడల్స్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ హై స్కూల్ జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ సాధించడం పట్ల నిజామాబాద్ అర్బన్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ అజ్మత్ ఖాన్, మీసాల ప్రశాంత్ కుమార్ విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులను అభినందించారు. అదేవిధంగా చందూర్ టీమ్రీస్ బాయ్స్ జట్టును పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాయిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ పి ఈ టి శ్రీకాంత్, సీనియర్ అథ్లెట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బెండలపాడు మినీ మేడారం జాతరలో నాయకులు ప్రత్యేక పూజలు

## అమ్మవార్లను దర్శించుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చండ్రుగొండ



మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న మినీ మేడారంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండి పాడిపంట సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు అశ్వరావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి కూడా పాల్గొని అమ్మవార్లకు పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అభివృద్ధికి రూ 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముస్లిం యువకుడైన ఫజల్ బక్షిని అమ్మవార్ల సమక్షంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దారం గోవిందరెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యానాయక్, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, మల్లెం కృష్ణయ్య, శివ, పుల్లయ్య, అన్వర్, చాపలమడుగు లక్ష్మణ్, బెండలపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వీర జవాన్లకు సిద్దాపూర్ గ్రామ యువకులు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గ్రామ యూత్ ఉపాధ్యక్షులు జీవ జీవన్ మాట్లాడుతూ పుల్వామా దాడి భారతదేశ చరిత్రలో చెరిగిపోని నెత్తుటి మరకగా మిగిలిపోయిందన్నారు సరిగ్గా ఆరేండ్ల జమ్మూ కాశ్మీర్-శ్రీనగర్ రహదారిపై వెళ్తున్న CRPF కాన్వాయ్ పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు ఈ ఘటనలో 40 మంది వీర జవాన్లు మృతి చెందారు. అయితే వీర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూఅంగన్వాడీ కేంద్రం వద్ద క్రొవతి వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు సీతారాం, అజయ్, బామన్ జీవన్, అభయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి


## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ , మండల ప్రాథమి పాఠశాల, నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులవారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. మన ఊరు మనబడి, కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికలను రికార్డులను పరిశీలించారు, పాఠశాల ఆవరణంలో ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ షేక్ మహబూబ్ అలీ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తదితరులున్నారు.

# జన్కంపేట్ గ్రామశివారులో అలజడి సృష్టిస్తున్న పులి..





## భయాందోళనలకు గురువుతున్న రైతులు,మేకల కాపరులు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామం నుండి నవీపేట్ వైపు వెళ్లే మార్గంలోని కంకర క్రషర్ మిషన్ సమీపంలో గల పంట పొలాల వద్ద గత వారం రోజుల క్రితం నుండి పులి అడుగుజాడలు కనిపిస్తున్నాయని రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. గత రెండు రోజుల క్రితం,మేకల కాపరులు తమ మేకలను మేపడానికి వెళ్లినప్పుడు, మేకల గుంపు నుండి పులి రెండు మేకలను తమ కండ్ల ముందే ఎత్తుకెళ్లిందని,ఈ సంఘటనతో పశువుల కాపరులు మరియు మేకల కాపరులు భయంతో ఆ ప్రాంతం వైపు వెళ్లటం మానుకున్నామని వారు పేర్కొంటూ,పులితో పాటు పులి పిల్లలు కూడా ఉన్నాయని అటవీశాఖ అధికారులను కోరుతున్నారు. గమనించినట్లు తెలిపారు.రైతులు,తమ పంట పొలాలకు వెళ్లాలంటే భయం వేస్తోందని,పొలాల వద్దకు వెళ్లకపోతే పంటలు నాశనం అవుతాయని తెలుపుతూ,వారు మరో ఇద్దరిని తోడుగా తీసుకుని పొలాల వైపు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఇకనైనా అటవీ శాఖ అధికారులు త్వరగా స్పందించి తగు చర్యలు చేపట్టి పులిని పట్టుకోవాలని రైతులు, పశువుల కాపరులు

# అపురూప వెంకటేశ్వర స్వామి 13వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి శివారులోగల పురూప వెంకటేశ్వర స్వామి 13వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి భక్తుల సందడి నెలకొంది . ఉదయం 9 గంటలకు శ్రీవారు ఉత్సవం ప్రారంభించి అభిషేకం గావించారు. అలంకార సేవ తిరువారాధన,శ్రీవారి దర్శనం జరిగింది సాయంత్రం 6-00 గంటలకు శ్రీ విష్ణు నామ సహస్రనామ స్తోత్ర పారాయణం,విస్వే క్సేన ఆరాధాన, వాసుదేవ పుణ్యవచనం, రక్షాబంధనం, మృత్స్య0 గ్రహణము, అంకురార్పణ గరుడ పటాధివాసం,తీర్థ ప్రసాద గోస్తి ఆర్యక్రమాలు జరిగాయి.కార్యక్రమంలో చుట్టుపరక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# దామోదరం సంజీవయ్య జయంతిలో మానాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకర యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయునీ చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి పుష్పాంజలి ఘటించారు. అదేవిధంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డితో పాటు సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులున్నారు.

# బ్రహ్మోత్సవాల్లో దేవాదాయ శాఖకు లక్ష 93 వేల 311 ఆదాయం...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి రూ.1,93 వేల 311ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వేణు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన హుండీ ఆదాయాన్ని గురువారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు.ఆలయానికి హుండీ ద్వారా 65,770 ప్రత్యేక అర్చన ద్వారా రూ.8058లు విరాళాల రూపంలో రూ.1250లు అన్నదానం సందర్భంగా వచ్చిన విరాళం 12811 సత్యనారాయణ వ్రతం ద్వారా 750 రూపాయలు సైకిల్ స్టాండ్ ద్వారా 7100రూపాయలు, కొబ్బరి కాయల ద్వారా 43,500 రూపాయలు, తైబజార్ ద్వారా 14170, కళ్యాణం విరాళం ద్వారా 1002,లడ్డు పులిహెూర దుకాణం ద్వారా 40 వేల రూపాయలు ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు.

# పెద్దగట్టు జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు

## టీజీఎస్ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16న తెల్లవారుజామున ప్రారంభమై ఈ నెల 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు. లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు.సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని తెలిపారు.జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-02-2025
5

# అకమంగా తరలిస్తున్న గంజాయి ముఠా అరెస్ట్

### 900 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజావెంకట రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

అక్రమంగా గంజాయిని తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్టు నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. డిచ్పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి గ్రామ జంక్షన్ వద్ద డిచ్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, సబ్ ఇన్స్పెక్టర్ వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో అదిలాబాద్ జిల్లా నుంచి హైదరాబాద్ వైపునకు ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరినీ అనుమానాస్పదంగా తనిఖీ చేశారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 900 గ్రాముల గంజాయి లభించినట్లు ఏసిపి తెలిపారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించి గంజాయి విక్రయించిన వారిని సైతం అదులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, 900 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి రాజ వెంకటరెడ్డి వివరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎవరైనా అక్రమంగా గంజాయి విక్రయించినా, సేవించినా చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు.




## వనదేవత లను దర్శించుకున్న బిఆర్ఎస్ మహిళా నేత వగ్గెల పూజా



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

అశ్వరావుపేట నియోజకవర్గ యువ మహిళా నాయకురాలు వగ్గెల పూజా వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని బెండాలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో జరుగుతున్న మినీ మేడారం జాతరలో గురువారం ఆమె పాల్గొని సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె వనదేవతలను వేడుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన ఆమెను ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగతం పలికి అమ్మవార్ల వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ డైరెక్టర్ కారం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, కడియాల హుస్సేన్, బాదుషా, ఆంగోతి లక్ష్మణ్, కాక లక్ష్మయ్య, ఎస్డి యాకూబ్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు జి విజయలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనుల పరిశీలన

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని, గుర్రపు డెక్క తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గునని అన్నారు. అదేవిధంగా చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యూజీడీ ) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. కార్యక్రమంలో భాగంగా ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఏం ఎల్ ఓ ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం జరిగింది. ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం వల్ల లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయి కాబట్టి వ్యాప్తి జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మురళి, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సర్వేల్ శ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయంలో 26 నుండి జాతర బ్రహ్మోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయం జాతర బ్రహ్మోత్సవాలు సంవత్సరాలుగా అనేక పూజలు అందుకుంటూ గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రతి సంవత్సరం లాగే జాతర బ్రహ్మోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయం అలయ చైర్మన్ వర్ధన్ రవి యాదవ్ శైలజు మాట్లాడుతూ తేదీ: 26.02.2025 బుధవారం రోజున ఉదయం 07:00 గం.లకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రాభిషేకం ఉదయం 9:30 ని.లకు నుండి రాత్రి 7:00 గంటలకు రుద్ర హోమం. తదుపరి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. తేది: 27.02.2025 గురువారం రోజున ఉదయం 8:30 ని.లకు స్వామి వారి చక్రతీర్థము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని దేవుని యొక్క కరుణాకటాక్షాలు పొంది అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండే విధంగా దేవుని కళ్యాణం జరుపుకుందాం. ప్రతి ఒక్కరు సహకరించి కమనీయంగా జరిగఘ కళ్యాణానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని దేవాలయ కమిటీ చైర్మన్ వర్ధం రవి యాదవ్ శైలజ మరియు దేవాలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, వివిధ పార్టీ గ్రామ శాఖలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ఆలయ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, వివిధ పార్టీ యువ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పవర్ ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ గాంధీభవన్లో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కులగనన సర్వే పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాన్సువాడ పట్టణ అధ్యక్షులు మాసాని శేఖర్ రెడ్డి , నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు నందు పటేల్ , బాన్సువాడ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్, అంజవ్వ గణేష్ , నియోజకవర్గ యువ నాయకుడు ఈశ్వర్ పాల్గొనడం జరిగింది.

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఇంటికి హై కమిషనర్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారి వైన్ ఓవెన్ సలహాదారు నాలిని రఘురామన్ శుక్రవారం హైదరాబాద్ లోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గం లో పెట్టుబడులు పెట్టాలని, అంతర్జాతీయ పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గారేత్ సనుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

నేరెళ్ల తండాలో యువకులు అంతా కలిసి పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లను స్ఫురించుకుంటూ గ్రామంలో ప్రధాన విధుల గుండా ర్యాలీ తీసి , ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు భారీ మొత్తంలో పాల్గొని వీర జవాన్ల మృతికి సంతాపంగా మౌనం పాటించి తమ నివాళిని అర్పించారు.

## రెండు ఇసుక టిప్పర్లను సీజ్..

### పోలీస్ స్టేషన్‌లకు తరలింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని శివారు ప్రాంతం లో ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఇసుక టిప్పర్ ను పట్టుకొని ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పాటు మరొక్క టిప్పర్ ను జన్కంపేట శివారులో పట్టుకొని సిజ్ చేసి ఆరోవ టౌను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయించినట్లు నిజామాబాద్ కు చెందిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు.సందర్భంగా ఓవర్ లోడ్ తో గాని వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు లేకుండా తిరిగితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.




## పెళ్లి రోజు వేడుకలలో పాల్గొన్న డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గ్రామ అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు బేగరి డాక్టర్ సాయిలు- సువర్ణ ల 16వ పెళ్లిరోజు సందర్భంగా వారి స్వగృహంలో ఆ దంపతుల చే కేక్ కట్ చేయించి, సన్మానం చేసి వివాహ వార్షికోత్సవశుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింలు, బాన్స్ వాడ అల్ ఇండియా అంబేద్కర్ సంగం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి. ఈ కార్యక్రమంలో కొత్త బాద్ తాడుకోల్ మాజీ సర్పంచ్ లు బేగరి సాయిలు, కుమ్మరి రాజు, అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షులు మాదరి శివయ్య, బోర్లం యూత్ పవర్ సొసైటీ అధ్యక్షులు మన్నె ఐకెపి సాయిలు, పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవెక్షించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో గల పటేల్ కుంట పార్క్‌లో జరిగే అభివృద్ధి పనులను , వెంకటేశ్వర నగర్, పీజేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర సివరేజ్ పనులను హెచ్ఎండిఏ, హెచ్ఎమ్డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి పర్యవేక్షించిన డివిజన్ కార్పొరే టర్ మాధవరం రోజా దేవి రంగారావు కార్పొరేటర్ మాట్లాడుతూ పటేల్ కుంట పార్క్‌లో సెప్టిక్ ట్యాంక్, క్యాంటీన్ షెడ్, వాకింగ్ ట్రాక్, పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి ఈ రామారావు, ఏఈ నైనశ్రీ హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, సీనియర్ సిటిజన్ సభ్యులు, స్థానిక నాయకులు పడిగేశ్వరరావు, చెన్నారావు, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-02-2025


# పర్సు పోయిందని ఫిర్యాదు చేస్తే ఒళ్ళు పగిలేలా కొట్టిన సీఐ..!

- అకారణంగా మహిళపై దుర్భాషలాడిన సీఐ..!
- లాఠీతో మహిళాపై బల ప్రయోగం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





పర్సు పోయిందని సీఐకి పిర్యాదు చేయడానికి వెళ్తే తన ఇష్టం వచ్చినట్లు దుర్భాషలడుతూ లాఠీతో ఒళ్ళు పగిలేలా కొట్టాడని ఓమహిళా ఆరోపించింది. లక్ష్మీ నరసింహస్వామి జాతర కోసం వెళ్ళిన తనను బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు అకారణంగా దూషించి కొట్టాడని బాధితురాలు బోయి భాగ్య ఆరోపించారు. వివరాల్లోకి వెళితే రెంజల్ మండలం ధూపలి గ్రామానికి చెందిన బోయి భాగ్య తన కుమారుడితో కలిసి ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ జాతర ఉత్సవాల కోసం వెళ్లారు. జాతరలో తన దగ్గర ఉన్న పర్సు పోయింది. దాంతో అక్కడే ఉన్నా పోలీస్ అవుట్ పోస్టులో పర్సు పోయిందని పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. చేసిన ఫిర్యాదును పట్టించుకోకుండా బందోబస్తులో ఉన్న సిఐ విజయబాబు నువ్వు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నావని బూతులు తిడుతూ తన దగ్గర ఉన్న లాటితో చితకబది నట్లు బాధితురాలు వాపోయింది. కాళ్ల పైన,నడుము భాగంలో వాతలు తేలాయంది. దాంతో బాధిత మహిళా ఎడపల్లి శుక్రవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఉన్నతాధికారులు స్పందించి దౌర్జన్యంగా తనపై దాడి చేసిన సీఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఇట్టి ఫిర్యాదుపై ఎస్సైను వివరణ కోరగా మహిళా ఇచ్చిన పిర్యాదుపై విచారణ చేపడతామని తెలిపారు.

## పర్యాటక కేంద్రంగా మారిన బాలానగర్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి ఇల్లు.!

### కార్పొరేటర్ అక్రమ కట్టడం పర్యాటక కేంద్రంగా మారడం హాస్యాస్పదం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణం ఇటీవలే వార్తల్లోకి ఎక్కటం స్థానికంగా బాలానగర్, వినాయకనగర్ ప్రాంతంలో దావానలంలా వ్యాపిం చింది. ఒక్కసారి వార్త వివిధ దిన పత్రికల్లో రావటం, కాంగ్రెస్ నేతలు ఆ వార్తా పత్రిక కటింగ్స్‌ను వాట్సాప్ గ్రూపుల్లో పంపించడంతో స్థానిక ప్రజలు బాలానగర్ కార్పొరేటర్ ఇంటిని చూడటానికి ఎగబడుతున్నారు. కార్పొరేటర్ నిజంగానే అక్రమంగా నిర్మించాడా అని చూడటానికి వెళుతున్నారు. మరికొందరైతే కార్పొరేటర్ ఇల్లు కూలుతుందని వాట్సాప్ లో వార్త చక్కర్లు కొట్టడంతో కార్పొరేటర్ ఇంటిని చివరగా చూసొద్దాం అంటూ పరుగులు పెడుతున్నారు. కార్పొరేటర్ ఇంటి కూల్చివేత వార్త స్థానికంగా ముఖ్యంగా వినాయకనగర్ కాలని అసోసియేషన్ సభ్యుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వినాయకనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కార్పొరేటర్ ఇంటికి కొంత దూరంలో వినాయకనగర్ కాలనీ అసోసియేషన్ కు సంబంధించిన కొంత మంది సభ్యులు గుంపులుగా గుమిగూడి చర్చించుకుంటూ ఉండటం కనిపించింది. ఏదీ ఏమైనా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ అక్రమ కట్టడం పర్యాటక కేంద్రంగా మారడం హాస్యాస్పదం..

## బాన్సువాడ స్వచ్ఛభారత్ టీం ఆధ్వర్యంలో వీర సైనికులకు జోహార్లు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ స్వచ్ భారత్ టీం వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వీర సైనికులకు జోహార్లు అర్పించారు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా బాన్సువాడ స్వచ్ భారత్ టీం నాయకులు మోచి గణేష్ మాట్లాడుతూ పుల్వామా దాడి ఘటన మన దేశానికి ఒక చీకటి రోజు అని. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించామన్నారు. 40 మంది సైనికులు అమరులైన పుల్వామా ఘటనకు నేటికి ఆరేళ్లు పూర్తి అయిందని, పాకిస్తానీ ఉగ్రముకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఇవే మా నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ స్వచ్ భారత్ టీం ప్రతినిధులు గాజుల భవాని ప్రసాద్ ,హనుమాన్లు, యూనుస్, అంబిలిపూర్ రాజు,, శంకర్ గౌడ్, వెంకట్, పోల్కం రాజు, శివ, అనిల్, రితేష్ ,సంజయ్, పుట్టి సాయిలు, గైని మొగులయ్య, తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శ్ ఫౌండేషన్ అనాథాశ్రమంకు నిత్యావసర వస్తువులు, సరుకులు పంపిణి

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మోతీ నగర్ జనసేన పార్టీ నాయకుడు డ్రైవ్ - దుట్టా రాఘవమ్మ ఇంటిగ్రిటి వాల్టరీ ఇవ్వాల్యున్ సంస్థ చైర్మన్ దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో శ్రీ ఆదర్శ్ ఫౌండేషన్ అనాథాశ్రమం వారికి నిత్యావసర వస్తువులు, సరుకులు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పంపిణి చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతు సేవా దృక్పథం ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన ఠాగూర్ కి వారికి సహకరించిన మిత్రబృందమునకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఎన్ . నాగేంద్రబాబు ,కొల్లా శంకర్ వేముల మహేష్ , పసుపులేటి ప్రసాద్, కలిగినీడి ప్రసాద్ , పోలే బోయిన శ్రీనివాస్ ,నర్సింగ్ రావు , శ్రీలత, నాగరాజు, శేషు కుమారి, వాసవి, శిరీస, విజయ్ కుమార్, కమ్మలి నాని, అశోక్ గాంధీ, రాధాకృష్ణ, పాండు రంగరావు, పడాల ప్రసాద్, వెంకన్న, స్వామి రాజు, వీరయ్య, మల్లికార్జున, సుజాత, శిరీష , దైవా తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి ముఖ్య మంత్రి సహాయ నిధి..

### ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పేద ప్రజల కు ముఖ్య మంత్రి సహాయ నిధి ఆపదలో పెన్నిధి, సంజీవిని లాగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి లోని బాలానగర్ డివిజన్ కు చెందిన బేబీ షేక్ అనయ (తండ్రి : షేక్ జావీద్ ) చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి కి ధరఖాస్తు చేసుకోగా, సి ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి 100000 మంజూరైనవి. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులు షేక్ అనయ లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భాదితులకు ఎప్పుడూ అండగా ఉంటానని, సరైన వైద్య చికిత్స లు అందేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేసారు.

# వర్ధన్నపేటలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు

- జనమే బలం అని నమ్మే నిస్వార్థ నాయకుడు ఈగ మల్లేశం
- ఇల్లంద రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు
- వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

వర్ధన్నపేట,14ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:





ప్రజా సేవే ధ్యేయంగా నిరంతరం జనమే తన బలమని నమ్మే నిస్వార్థ నాయకుడు ఈగ మల్లేశం అని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్న పేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి అన్నారు. శుక్రవారం కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్, పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం జన్మదిన వేడుకలను వర్ధన్నపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి హాజరయ్యారు. మొదట వర్ధన్నపేట మండలం ఇల్లందలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఈగ మల్లేశం జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేశారు. అనంతరం ఈగ మల్లేశం స్వగృహంలో నిర్వహించిన వేడుకల్లో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వర్ధన్నపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి పిట్టల భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, ప్రెస్ క్లబ్ సభ్యులు కత్తి వేణు కుమార్, గడ్డం నాగరాజు, సమ్మెట రాజు, సట్ల అనిల్, పసునూరి మురళి, ఆభర్ల బాలకొమురయ్య, నాయకులు పెంచికల కుమారస్వామి, తుమ్మల యాకయ్య, ఏరుకొండ వేణుగోపాల్ రావు, మాజీ సహకార సంఘం డైరెక్టర్ కంకర శ్రీనివాస్, కొండేటి శ్రీనివాస్, పిట్టల రాజు, పెదగోని కవిరాజు, సిలువేరు రాజుకుమార్, పుట్ట రఘు గౌడ్, జర్నలిస్టులు మహ్మద్ అజిజుద్దీన్, రాజు, నరేష్, వివిధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సిఐ రాజేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా రాజేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్, బాలాజీ నగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరావు లకు కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్ కలిసి వారికి పూల బోకే అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ. జంగిర్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్, అంజి రెడ్డి, శంకర నాయక్, బాలయ్య,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు

### బుల్లెట్ కృష్ణ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక వేత్త సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి 15న జాతీయ స్థాయిలో నిర్వహించాలని పార్లమెంట్ జీరో అవర్ లో కేంద్రం దృష్టికి బీజేపీ తెలంగాణ ప్రతినిధుల బృందం తీసుకువెళ్లడం జరిగింది. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించాయి కానీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును పురస్కరించుకొని సాధారణ సెలవు దినం ప్రకటించాలని దేశంలో ఉన్న బంజార గిరిజన సోదరులు సదుసంత్ లు డిమాండ్ చేస్తున్నారని బీజేపీ నాయకులు బుల్లెట్ కృష్ణ నాయక్ తన ప్రకటనలో పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బంజార గిరిజన లంబాడాల డిమాండ్ లను పరిగణలోకి తీసుకోవాలని కోరడం జరిగింది.

## వైద్యుల నిర్లక్ష్యానికి కడుపు కోతకు గురైన ఆదివాసీ కుటుంబం

### కారణమైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా మాత శిశు ఆసుపత్రికి ప్రసవం కోసం బుధవారం వచ్చిన నెన్నల మండలం మైలారం గ్రామానికి చెందిన గావిడి సుమలత కు సకాలంలో వైద్యం అందించకపోవడంతో నిండు గర్భిణిగా ఉన్న సుమలత కడుపులోనే శిశువు మరణించడం జరిగిందని ఈ సంఘటనకు బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని సిపిఎం బృందం శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, రెండు రోజులుగా బాధితురాలు,కుటుంబ సభ్యులు వైద్యులను ఎంత వేడుకున్న కనికరం చూపించలేదని, చివరికి శుక్రవారం ఆపరేషన్ చేసి, కడుపులో చనిపోయిన శిశువును తీసి, కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు.చనిపోయిన శిశువును పట్టుకొని, కుటుంబ సభ్యులు ఇక్కడనే ఉంటే గొడవలు జరగడంతో పాటు తమ నిర్లక్ష్య దోరణి బయటపడి, ఎక్కడ తమ ఉద్యోగాలు పోతాయోననే భయంతో మరణించిన శిశువును ఇతర కుటుంబ సభ్యులతో దహన సంస్కారణలకు ఇంటికి పంపించడం జరిగిందన్నారు. తొలి కాన్పుతో బిడ్డ కోసం ఎంతో సంతోషంగా ఎదురు చూస్తున్న తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ఆనందం వైద్యుల నిర్లక్ష్యం మూలంగా గాలిలో కలిసిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈసంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, ఐఆర్సిపి నాయకులు కామిల్లా జయరావ్ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-02-2025


# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో
# ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు

**వర్దన్నపేట,14ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**



అయ్యప్ప సేవా సమితి ఇల్లంద వారి ఆధ్వర్యంలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారులోని ఆకేరు వాగు ఒడ్డున గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మాజీ సర్పంచ్, అయ్యప్ప సేవా సమితి ప్రతినిధి పెంచాల కుమారస్వామి ఆధ్వర్యంలో కేంద్రం ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచాల కుమారస్వామి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి యాకయ్య, ఆభర్ల సాయిలు, పెదగోని కవిరాజు, పోలేపల్లి శ్రీను, సట్ల సుభాష్, బూడిద రమేష్, అడుప రాజు, అమరావతి రాజు, కావటి రాజు, సమ్మెట రాజు, సుంకరి ప్రశాంత్, సట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఫిరంగి గడ్డ యూత్ ఆధ్వర్యంలో..

వర్దన్నపేట ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని ఫిరంగి గడ్డ ప్రాంతంలో యూత్ అసోసియేషన్ నాయకులు బక్కతట్ల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కతట్ల శ్రీనివాస్, పూజారి మాస్టర్ శ్రీను, పూజారి శ్రీనివాస్, బొంత యాకాంబ్రం, రామగిరి వేణు, వడ్లకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో...

వర్దన్నపేట, పద్మశాలి సంఘం వర్దన్నపేట ఆధ్వర్యంలో ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు



ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని ఈగ మల్లేశం నివాసంలో పద్మశాలి సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పెద్దూరి సంజీవ రావు, మండల అధ్యక్షులు రాంచందర్, పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు కుమార్ ల ఆధ్వర్యంలో కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం సోదరుడు ఈగ దామోదర్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, వర్దన్నపేట పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేనే ఆఖరి రెడ్డి సీఎం అయినా ఫర్వాలేదు



(మొదటి పేజీ తరువాయి)..

ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. సర్వేలో పాల్గొనని వారిలో కొందరు విధిలేక, ఆ సమయానికి లేక ఇవ్వక పోవచ్చనని, కేసీర్ లాంటి వారు తెలిసీ.. కావాలనే ఆ లెక్కల్లోకి రాలేదని ఆరోపించారు. "పోయిన మంత్రివర్గంలో కె.చంద్రశేఖర్‌రావు, కేటీ రామారావు, హరీశ్‌రావు, దయాకర్‌రావు, వినోద్‌రావు ఆ రావు.. ఈ రావు.. ఇంతమంది ఎట్ల వచ్చినరంటూ ఇప్పుడు బీసీలు నిలదీస్తరనే భయంతోనే లెక్కల్ని గందరగోళం చేసి గంగలో కలపాలని కుట్ర చేస్తున్నరు. లెక్క తేలితే వాళ్లింట్లో వార్డు మెంబర్ తప్ప ఏ పదవీ రాదు" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. లెక్క తప్పంటే మళ్లా మొదటికి వస్తది : స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత ఏ కులాల వారు ఎంతున్నరన్న లెక్కను కాంగ్రెస్ ప్రభుత్వం తేలిస్తే అర్థం చేసుకోకుండా ఈ లెక్కను కొందరు బీసీలు తప్పు పడుతున్నారని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లెక్క తప్పంటే వ్యవహారం మళ్లీ మొదటికి వస్తదని హెచ్చరించారు. కొందరు తెలియకుండానే కేసీఆర్ కుట్రకు సహకారం అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. సర్వేలో సేకరించిన 8 పేజీల వివరాలు.. సర్వేలో పాల్గొన్న కుటుంబాలు సంతకం చేసి ఇచ్చినవేనని వివరించారు. సర్వేలో లెక్కలు చెప్పని 3.1 శాతం మంది.. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జన జీవన స్రవంతిలో కలవాలని, వీరూ లెక్కల్లోకి వస్తే బీసీ, ఎస్సీ, మైనార్టీల శాతం పెరగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

# మోటార్లకు మీటర్లు పెట్టం

(మొదటి పేజీ తరువాయి)..

రాజస్థాన్ ప్రభుత్వంతో 1,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కోసం ఒప్పందం చేసుకున్నామనీ, దానికి ప్రతిగా ఆ రాష్ట్ర ప్రభుత్వం 1,600 మెగావాట్ల థర్మల్ పవర్ కోసం తమతో ఒప్పందం చేసుకుందని తెలిపారు. జెన్‌కో ఆధ్వర్యంలోనే రామగుండం పాత పవర్ ప్లాంట్ స్థానంలో 800 మెగావాట్ల మరో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విద్యుత్ పాలసీ గురించి వివరించారు. 2035 నాటికి క్లీన్ అండ్ గ్రీన్ విద్యుత్ పాలసీ ద్వారా 40వేల మెగావాట్లు విద్యుదుత్పత్తిని టార్గెట్‌గా గుర్తించామనీ, దీనికోసం దావోస్‌లో సన్ పెట్రో కెమికల్‌తో రూ.45వేల కోట్ల విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతికి రూ.1,684.33 కోట్లు చెల్లించామనీ, లబ్ధిదారుల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని చెప్పారు. డిస్కంల నిర్వహణ కోసం ఉదరు పథకం ద్వారా రూ.3,246.36 కోట్లు, గణేష్ మండపాలకు రూ.16.92 కోట్లు, వ్యవసాయ పంపుసెట్ల కోసం రూ.13,269 కోట్లు చొప్పున విద్యుత్ శాఖకు మొత్తం రూ.18,615 కోట్లు చెల్లించామని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912ను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు.

# వేగంగా తెలంగాణ అభివృద్ధి

### రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి, భూగర్భ జలవనరుల పెరుగుదల
### తలసరి ఆదాయం రూ.3.56 లక్షలు
### హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును ప్రోత్సహించాలి
### నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణలో ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ : దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5 శాతం ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ.3.56 లక్షలుగా ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలతోపాటు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళు న్నామనేదే మెరుగైన ప్రయాణమని అన్నారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందనీ, రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని సూచించారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగాన్ని విస్తరించాలని కోరారు. నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగి రైతులు అనేక పంటలు పండించే స్థాయికి చేరుకున్నారని వివరించారు. నీటి కొరత ఉన్న జిల్లాలను గుర్తించి నాబార్డ్ తన సహకారాన్ని మరింత విస్తరించాలని కోరారు. నీటిని ఆదా చేసే డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయడంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే అవకాశం ఉందన్నారు. ఇజ్రాయిల్ అద్భుతమైన వ్యవసాయ వృద్ధిని సాధించిందని గుర్తు చేశారు.

### లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు

ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడకుండా ఉండడానికి దేశంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి విక్రమార్క అన్నారు. ఆయిల్ పామ్ సాగులో మలేషియా ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. తెలంగాణలోనూ ఆయిల్ పామ్ సాగును బలోపేతం చేయాలని కోరారు. మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు వంటి విలువైన పంటలకు తెలంగాణ పేరుగాంచిందని వివరించారు. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి పనులను నాబార్డు చేపట్టాలని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా


**వర్ధన్నపేట,14ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీల పదవి కాలం పొడిగించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట పిఏసిఎస్ ఛైర్మెన్ కౌడగానీ రాజేష్ ఖన్నా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు.


# భారత్‌కు ఎఫ్35 యుద్ధ విమానాలు.

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబందాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యం " అని మోడీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు.



# త్వరలోనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)..



భారీగా పన్నులు వేస్తున్నా యర న్నారు. చైనాపై భారీగా పన్నులు విధిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 2030 నాటికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మోడీ పర్యటన రోజునే భారత్‌పై టారీఫ్‌ల పెంపును ట్రంప్ బలంగా నొక్కి చెప్పారు. కొన్ని గంటల ముందే అన్ని దేశాలపై సుంకాలను అమలు చేస్తూ ఫైల్‌పై సంతకం చేశారు. భారతీయ మార్కెట్లలో ప్రవేశించ డానికి అసమంజసంగా ఉన్న అధిక సుంకాలు తమకు ప్రధాన సమస్యగా ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. కాగా సుంకాల విషయంలో రెండు దేశాల మధ్య స్పష్టత రాకపోవడం గమనార్హం. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ చర్చల క్రమంలో భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలను, చమురును విక్రయించేందు కు అమెరికా అంగీకరించింది. ఈ సంవత్సరం నుండే భారత్‌కు సైనిక అమ్మకాలు పెంచుతామని సమావేశం తర్వాత ట్రంప్ ప్రకటించారు. వాటిలో భాగంగా ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేస్తామని చెప్పారు. అంతేకాక భారత్‌కు ఇంధనాన్ని విక్రయిస్తామని తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్య లోటును భర్తీ చేసేందుకు అమెరికా నుండి చమురు, గ్యాస్‌ను భారత్ దిగుమతి చేసుకుంటుందని అన్నారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు రెండు దేశాలు అంగీకరించాయని ట్రంప్ చెప్పారు. త్వరలోనే కొత్త రక్షణ ఫ్రేమ్‌వర్క్ కూడా కార్యరూపం దాలుస్తుందని ప్రకటించారు. ముంబయిపై జరిగిన 26/11 ఉగ్ర దాడిలో కీలక నిందితుడిగా ఉన్న తహావర్ రాణాను భారత్‌కు అప్పగించేందు కు అమెరికా ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ ఏడాది నుండే భారత్‌కు అనేక బిలియన్ డాలర్ల విలువ కలిగిన సైనిక విక్రయాలను పెంచడం ప్రారంభిస్తామని అన్నా రు. మోడీతో జరిగిన సమావేశం వివరాలను తెలియజేస్తూ ఇప్పటికే రక్షణ భాగస్వామ్యాన్ని విస్తరించుకున్నామని, ఆర్థిక సంబంధాలను కూడా బలోపేతం చేసుకుంటామని ట్రంప్ చెప్పారు. మంచి విశ్వాసానికి సంకేతంగా వాణిజ్య సంబంధాలకు మరింత న్యాయాన్ని జోడిస్తామని, పరస్పరం ఇచ్చి పుచ్చుకునే వైఖరిని అవలంబిస్తామని ట్రంప్ తెలిపారు. అక్రమ వలసలు కూడా తమ మధ్య చర్చకు వచ్చాయని, ఇవి కేవలం భారత్‌కే పరిమితం కాలేదని మోడీ చెప్పారని అన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు తామిద్దరం కృషి చేస్తామని తెలిపారు.

అంతర్జాతీయ అంశాలపై :ఇండో-పసిఫిక్‌లో శాంతి, సుస్థిరత, సౌభాగ్యాన్ని పెంచేందుకు భారత్, అమెరికా కలసికట్టుగా కృషి చేస్తాయని మోడీ తెలిపారు. ఈ విషయంలో క్వాడ్ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. భారత్-మధ్య ప్రాచ్య యూరప్ ఆర్థిక కారిడార్‌ను కూడా ఆయన ప్రస్తావిస్తూ ఈ ప్రాంతంలో ఆర్థిక కారిడార్ల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. చరిత్రలోనే అతి పెద్ద వాణిజ్య రహదారిని నిర్మించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ రహదారి భారత్ నుండి ఇజ్రాయిల్, ఇటలీ, అమెరికా వరకూ ఉంటుందని చెబుతూ ఓడరేవులు, రైల్వేలు, సముద్ర గర్భంలోని కేబుల్స్ ద్వారా భాగస్వాములను కలుపుతామని వివరించారు. దీనిపై పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు.

ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

ఉగ్రవాదంపై పోరు విషయంలో భారత్, అమెరికా దేశాలు కలిసి కట్టుగా వ్యవహరి స్తాయని మోడీ చెప్పారు. సీమాం తర ఉగ్రవాదాన్ని అంతం చేయాలంటే పటిష్ట చర్యలు అవసరమని తాము అభిప్రాయ పడ్డామని అన్నారు. ముంబయి ఉగ్ర దాడి నిందితుడైన రాణా అప్పగింత అంశాన్ని ఆయన ప్రస్తావించారు. భారత్‌లో మారణకాండ సాగించిన వ్యక్తిని అప్పగిస్తున్నందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సాంకేతిక సహకారంపై : వ్యూహాత్మకమైన, విశ్వసనీయ భాగస్వామిగా భారత రక్షణ సన్నద్ధతల్లో అమెరికా ముఖ్య పాత్ర పోషిస్తోందని మోడీ తెలిపారు. రాబోయే కాలంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకుంటామని, ఉత్పత్తి చేస్తామని, బదిలీ చేస్తామని చెప్పారు. 21వ శతాబ్దం సాంకేతికతోనే ముడిపడి ఉన్నదని అంటూ ఈ రంగంలో రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం ప్రజాస్వామిక విలువలపై విశ్వాసంతో, నూతన దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఖనిజాలు, ఔషధాల విషయంలో బలమైన సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసుకునే విషయంపై రెండు దేశాలు దృష్టి సారిస్తాయని మోడీ చెప్పారు. అంతరిక్ష సహకారం విషయంలో కూడా తమ మధ్య సన్నిహిత సహకారం నెలకొని ఉన్నదని అంటూ ఇస్రో, నాసా మధ్య పరస్పరం మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. భారతీయ ఉపగ్రహంపై రెండు దేశాలు త్వరలోనే అంతరిక్షంలోకి వెళతాయని చెప్పారు.

చైనాతో సంబంధాలపై :భారత్-చైనా సరిహద్దులో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని, అవి ఆగిపోవాల్సిన అవసరం ఉన్నదని మోడీ చెప్పారు. ఈ విషయంలో తన సాయం అవసరమైతే చేస్తానని అన్నారు. 'మాకు చైనాతో మంచి సంబంధాలు ఉంటాయని అనుకుంటున్నాను. కోవిడ్ వచ్చే వరకూ దేశాధ్యక్షుడు క్సితో బాగానే సంబంధాలు నెరిపాను. అప్పటి వరకూ మేము బాగా సన్నిహితంగా గడిపాం. ప్రపంచంలో చైనా ఓ ముఖ్య పాత్ర పోషిస్తోందని నేను విశ్వసిస్తున్నాను. ఉక్రెయిన్, రష్యా యుద్ధ నివారణకు వారు కృషి చేసి ఉండవచ్చు. భారత్-చైనా సరిహద్దులో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. అవి కొనసాగుతూనే ఉన్నాయని అనుకుంటున్నా. ఈ విషయంలో నేనేమైనా చేయగలిగేది ఉంటే చేస్తా. ఎందుకంటే ఘర్షణలు ఆగిపోవాలి. అవి చాలా కాలం నుండి కొనసాగుతున్నాయి. హింస జరుగుతోంది. చైనా, రష్యా, భారత్%ా%మేమందరం కలిసి ముందుకు సాగగలం. అది చాలా ముఖ్యం' అని మోడీ వివరించారు. అంతకుముందు ట్రంప్ ఓవల్ కార్యాలయంలో మోడీని కలిశారు. ఆయనతో కరచాలనం చేసి హత్తుకున్నారు. ప్రధాని మోడీని 'దీర్ఘకాల స్నేహితుడి'గా అభివర్ణించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999